విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 23 మే -2025 4 పేజీలు



తెలుగు జాతి గర్వపడేలా మహానాడు నిర్వహణ -ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:చరిత్రలో నిలిచిపోయేలా కడపలో మహానాడును నిర్వహించుకోవాలని మహానాడు సమన్వయ కమిటీ సభ్యులు, నెల్లూరు పార్లమెంటు సభ్యులువేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం కడపలో మహానాడు నిర్వహించనున్న ప్రాంగణాన్ని ఆయన పరిశీలించారు. ఎంపీ వేమిరెడ్డి తో కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను వేమిరెడ్డి పరిశీలించారు. ఇప్పటివరకు చేసిన పనులపై అడిగి తెలుసుకున్నారు. భారీగా తరలి రానున్న నాయకులు, కార్యకర్తల వసతులకు సంబంధించి ఆరా తీశారు.అనంతరం ఆయన పలు సూచనలు చేశారు. ఎంపీ వేమిరెడ్డితో టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, రవీంద్ర రెడ్డి తదితరులు ఉన్నారు.

(వివరాలు 3వ పేజీలో)

పరిశ్రమలకు త్వరితగతిన అనుమతులు-కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత దృష్ట్యా వివిధ శాఖల అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని కలెక్టర్ ఒ.ఆనంద్ సంబంధిత అధికారులకు సూచించారు. గురువారంకలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలోజిల్లా పరిశ్రమలు ఎగుమతులప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తుల పురోగతి, పిఎంఈజిపి రుణాల మంజూరు, క్లస్టర్‌డెవలప్‌మెంటు ప్రోగ్రాం మొదల్కెన అంశాలను జిల్లా పరిశ్రమలశాఖ జిఎంమారుతీ ప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు సంబంధించిఅన్ని అనుమతులను ఆయా శాఖల అధికారులు సత్వరమే మంజూరు చేయాలన్నారు.పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తొందరగా అనుమతులు ఇవ్వాలన్నారు. భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి పెండింగ్ లో ఉన్న ముటేషన్స్ ను వెంటనే పూర్తి చేయాలన్నారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు చర్యలు చేపట్టని అధికారులపై క్రమశిక్షణ చర్యలకు వెనుకాడేది లేదన్నారు. అధికారులందరూ సమావేశ ఉద్దేశాలను

అర్థం చేసుకొని తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఆటోనగర్‌లోని ఇరిగేషన్ కాలువ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు.ఆహార ప్రాసెసింగ్ రంగంలోని సూక్ష్మ సంస్థలను ఆధునికరించడం, వ్యక్తిగత మైక్రో సంస్థలు స్థాపించేందుకు ఉద్దేశించిన ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ సంస్థల అధికారికీకరణ పథకాన్ని జిల్లాలో అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పరిశ్రమలు, డిఆర్డిఏ, మెప్మా అధికారులు ఈ దిశగా కృషి చేయాలన్నారు. ప్రాజెక్టు వ్యయంపై 35 శాతం క్రెడిట్-లింక్డ్ మూలధన సబ్సిడీ గరిష్టంగా రూ.10 లక్షలు వరకు ఉన్నదని తెలిపారు.టిబి బాధితులకు పోషక సహాయం అందించండి:పీఎం టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం అమలులో భాగంగా వివిధ కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతగా టిబి బాధితులకు ఆర్థిక, పోషక సహాయం అందించాలని సూచించారు. టిబి రోగులకు నెలవారీ పోషకాహార కిట్ అందించాల్సి ఉన్నందున, పరిశ్రమలుఇతోధికంగాసాయంఅందిం చాలన్నారు. టిబి నిర్మూలన లక్ష్యాన్ని సాధించే క్రమంలో స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ రంగ సంస్థలు తోడ్పడాలన్నారు.పరిశ్రమవర్గాలు యోగాంధ్రలో భాగస్వాములు కావాలి:జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మన రాష్ట్రానికి భారత ప్రధాని విచ్చేయుచున్న సందర్భంగా యోగాంధ్ర పేరుతోనెల రోజులు పాటు జిల్లాలో ప్రత్యేక యోగ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని కృష్ణపట్నం పోర్టు,ఎడిబుల్ ఆయిల్ యూనిట్ ఉద్యోగులు, ఇతరపరిశ్రమ వర్గాలు తమ పరిధిలో యోగాను ఆచరించే విధంగా అవగాహన కలిగించాలన్నారు. యోగాంధ్రలో అందరూ భాగస్వాములై ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణంలో పాలుపంచుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ఎపిఐఐసి జడ్ఎం శివకుమార్, ఆర్డీవోలు అనూష, పావని, వంశీ కృష్ణ, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, విద్యుత్, ఆర్అండ్‌బి ఎస్ఈ లు విజయన్, గంగాధర్, డిటిసి చందర్, జిల్లా టిబి నివారణ అధికారి ఖాదర్ వలి, కమిటీ సభ్యులు ఎపికె రెడ్డి,ఒమ్మిన సతీష్, శ్రీనివాసులు, భక్తవత్సలం, వెంకటేష్, కృష్ణపట్నం పోర్టు ప్రతినిధి రామ్, ప్రింటింగ్ క్లస్టర్ నిర్వాహకులు మల్లికార్జున్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కేశవరావు పాల్గొన్నారు.

జనసేన సభ్యత్వ కిట్లు పంపిణి

విశాలాంధ్ర-ముత్తుకూరు : దశాబ్ద కాలం పాటు జనసేన జెండా పట్టి గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కష్టపడిన జన సైనికుల బాగోగులు వారి కుటుంబాలకి ఒక రక్షణ కల్పించే విధంగా జనసేన ని పవన్ కళ్యాణ్ ఒక మంచి ఆలోచనతో ఈ యొక్క క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగిందని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. గురువారం సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన క్రియాశీలక జనసైనికులకు

2

జలదంకిలో ఘనంగా తిరంగా యాత్ర

విశాలాంధ్ర-జలదంకి : మండల కేంద్రమైన జలదంకి లో గురువారం తిరంగా యాత్రను నిర్వహించారు. భారత సైన్యానికి మద్దతుగా, ఆపరేషన్ సింధుర్ విజయవంతానికి కారకులైన త్రివిధ దళాలకు తమ మద్దతును తెలియజేస్తూ బిజెపి, టిడిపి, జనసేన, పలు పార్టీల, స్వచ్ఛంద సేవా సంస్థల నేతలు మువ్వన్నెల జెండాను చేత పట్టి భారత్ మాతాకి జై అనే నినాదాలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వద్దే శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని ఖండించారు. అసువులు

2

అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి : అల్లూరు మండలం సింగపేట పంచాయతీ మూర్తి రాజుసంగం గ్రామానికి చెందిన నాలుగు గడ్డి వాములు ఇటీవల అగ్నికి ఆహుతి కావడం జరిగిందన్న విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి గురువారం మూర్తి రాజు సంగంలోని అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ఆర్థిక సహాయం చేశారు. నష్ట పరిహారం అందేవిధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి అమర్ రెడ్డి, పోలిశెట్టి శ్రీనివాసులు, పొట్టేళ్ల శ్రీనివాసులు, చల్లా రాంబాబు, జనసేన నాయకులు తేజ, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

220 కె.వి సబ్ స్టేషన్‌లో నూతన 100 ఎంవిఏ ట్రాన్స్‌ఫార్మర్ భూమిపూజ : ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు:పట్టణ పరిధిలోని దివివారిపాలెం గ్రామంలో 220 కె.వి సబ్ స్టేషన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేయనున్న 100 ఎం వి ఏ సామర్థ్యంతో కూడిన నూతన ట్రాన్స్‌ఫార్మర్ నిర్మాణానికి గురువారం ఉదయం 10:00 గంటలకు జరిగిన భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథు లుగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు..ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి 100 ఎంవిఏ అధిక సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా నియోజకవర్గంలోని అన్ని ప్రాంతంలోని విద్యుత్ సరఫరా మరింత నాణ్యతగా, నిరవధికంగా అందించవచ్చునని తెలిపారు. రాబోయే రోజుల్లో పరి శ్రమలు, వ్యవసాయ పనులకు, గృహ వినియోగానికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయటానికి ఈ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు ఉపయోగపడుతుందని తెలియ జేశారు..ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి విద్యుత్ అధి కారులు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షేక్ అమీన్, సివిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగరాజు, సివిల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధీర్ బాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు, 220 కెవి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవితేజ పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఉప్పుటూరి శ్రీని వాసరావు, చదలవాడ కొండయ్య దివివారిపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కూటమి నేతలు, మహిళలు పాల్గొన్నారు.

ఐదేళ్లలోపు చిన్నారులందరికీ ఎంఆర్ వ్యాక్సిన్‌తప్పనిసరి : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: జిల్లాలో ఐదేళ్లలోపు చిన్నారులందరికీ ఎంఆర్ (మీజిల్స్, రూబెల్లా టీకా) వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ వారి ఛాంబర్‌లో ఎంఆర్ వ్యాక్సినేషన్‌పై జిల్లా టాస్క్‌ఫోర్సు కమిటీ సమావేశంనిర్వహించారు. తొలుత జిల్లాలో తట్టు,పొంగు, రూబెల్లా వ్యాధుల నివారణకు తీసుకుంటున్న చర్యలు, చిన్నారులకు అందించిన టీకాల వివరాలను జిల్లా ఇమ్యూన్జేషన్ అధికారి డాక్టర్ ఉమామహేశ్వరి కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తట్టు, పొంగు వ్యాధుల నివారణ టీకాలు వేసుకోకుండా వున్న చిన్నారులను గుర్తించి ప్రతిఒక్కరికీ టీకాలు వేయాలన్నారు. తట్టు, పొంగు కేసులు నమోద్కెన ప్రాంతాల్లో ముమ్మరంగా సర్వే చేసి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు.ముందస్తు జాగ్రత్తలపై స్థానిక ప్రజలకుఅవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో మూడురౌండ్లలో ఎంఆర్ వ్యాక్సిన్ క్యాంపెయిన్‌నిర్వహించాలన్నారు ఈనెల 26 నుంచి 31వరకు మొదటి రౌండ్, జూన్ 23 నుంచి 28 వరకు రెండోరౌండ్, జూల్కె 21 నుంచి 26వరకు మూడో రౌండు టీకాల కార్యక్రమం జిల్లావ్యాప్తంగా నిర్వహించారు. ప్రధానంగా అర్బన్ ప్రాంతాల్లో, మురికివాడలు, ఇటుక బట్టీలు, భవన నిర్మాణ ప్రాంతాలు, మత్స్యకార గ్రామాలను లక్ష్యంగా చేసుకుని ఈ ప్రాంతాల్లో ప్రతిఒక్క చిన్నారికి వ్యాక్సిన్ అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఐదేళ్లలోపు ఏ ఒక్క చిన్నారి కూడా టీకాలు వేసుకోకుండా వుండకూడదని, ప్రతిఒక్కరికీ టీకాలు అందించేందుకు వైద్యారోగ్యశాఖ సిబ్బంది ప్రత్యేక దృష్టి

2

జనసేన సభ్యత్వ కిట్లు పంపిణి

(మొదటి పేజీ తరువాయి)

సభ్యత్వం నమోదు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న సభ్యులకి ప్రమాద బీమా, ఐదు లక్షల రూపాయలు యాక్సిడెంట్ అయిన వారికి, వైద్య ఖర్చుల నిమిత్తం 50 వేల రూపాయలు అందించే విధంగా ఈ యొక్క సభ్యత్వాన్ని రూపు దిద్దడం జరిగిందన్నారు. అలాగే క్రియాశీలక సభ్యులు పార్టీలో భాగస్వాములుగా ఉన్న వారందరి పాత్ర ఉండేలా ఈ యొక్క కార్యక్రమాన్ని కొనసాగించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.సర్వేపల్లి నియోజకవర్గంలో 3,607 సభ్యత్వాలను నమోదు చేయించిన 53 మంది క్రియాశీలక వాలం టీర్లుగా పనిచేయడం నిజంగా ఎంతో గర్వంగా ఉందన్నారు.ఇదే ఉత్సాహం తో ఇంకా బలంగా పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేస్తూ ఎక్కువమందిని ఇంకా క్రియాశీలక సభ్యులుగా పార్టీలోకి ఆహ్వానిస్తామని తెలిపారు.పవన్ కళ్యాణ్ భావజాలం నచ్చి ఆయన నిజాయితీని నమ్ముకున్న సిద్ధాంతాన్ని నమ్మి పార్టీ కోసం కష్టపడిన వాళ్లని కష్టపడుతున్న వాళ్లని ఎప్పుడు కూడా పార్టీ గుండెల్లో పెట్టుకొని కాపాడుతుందని పవన్ కళ్యాణ్ తెలిపారు అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ఏ ఎం సి డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు, పినిశెట్టి మల్లికార్జున్, ఐటి టీం పసుపులేటి ప్రసాద్, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, నారదాసు రవి, అశోక్, మస్తాన్, కిషోర్, చల్లా చెంచయ్య, మణి,గండు ఆనంద్, శరత్,తదితరులు పాల్గొన్నారు.

జలదంకిలో ఘనంగా తిరంగా యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

బాసిన కుటుంబాలకు తమ సంతాపాన్ని తెలియజేశారు. ముష్కర్లు ఘాతుకానికి పాల్పడిన తర్వాత మోడీకి చెప్పుకో అన్న మాట భారతీయులైన ప్రతి ఒక్కరికి రక్తం మరిగించేలా చేసిందని, ఆపరేషన్ సిందూర్తో పాకిస్తాన్‌కు భారత ప్రధాని మోడీ సరైన గుణపాఠం చెప్పారన్నారు. ఉగ్రవాదులు ఎక్కడ ఉన్న వదిలేది లేదని మోడీ చెప్పిన మాట నిలబెట్టుకున్నారని, త్రివిధ దళాలకు అందరూ అండగా నిలుద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ముడి కిషోర్ రెడ్డి, సీనియర్ నాయకులు హనుమారెడ్డి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు తోట మురళి, జలదంకి ఎస్ఐ లతీపునిస, టిడిపి నాయకులు ఏగూరి రఘు, వడ్డే వంశీ, దండ పవన్ కుమార్, ఎంపిటిసి పుట్టుబోయిన మాధవరావు,పలు పార్టీల కార్యకర్తలు, నాయకులు, ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

ఐదేళ్లలోపు చిన్నారులందరికీ ఎంఆర్ వ్యాక్సిన్‌తప్పనిసరి : కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

పెట్టాలన్నారు. జిల్లాలో ఒక్క కేసు కూడా నమోదు కాకుండా ఉండడమే ప్రధాన లక్ష్యంగా ఎంఆర్‌టీకాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సుజాత, ఐసిడిఎస్ పిడి సువర్ణ, డిసిహెచ్ఎస్ పరిమళ, మెప్మా పిడి లీలారాణి, ఐటిడిఎ పివో మల్లికార్జున్‌రెడ్డి, జిల్లా మలేరియా అధికారి హుస్సేనమ్మ , డాక్టర్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు పట్టణంలోని 26 వార్డు రజక పాలెం మరియు అంకమ్మ గుడి వద్ద హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ముందుగా ఈ జయంతి వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కి స్థానిక నాయకులు ప్రజలు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హనుమంతుని ఆశీస్సులతో కందుకూరు నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, ప్రజలు భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరి ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:హనుమ జయంతిని పురస్కరించుకొని నెల్లూరు నగరం స్టోన్ హౌస్ పేటలోని కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని ఆలయ కమిటి సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భముగా కన్యకాపరమేశ్వరి ఆలయంలో పుష్పాలంకారణతో ప్రత్యేకంగా రూపొందించిన హనుమంతుల వారి ప్రతిమను ఆమె దర్శించుకున్నారు. అనంతరం కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారితో ముంగమూరు చైతన్య రెడ్డి, ఆడపాల అనీష్ రెడ్డి పాల్గొన్నారు.

హనుమ జయంతి బైక్ ర్యాలిలో పాల్గొన్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:శ్రీ హనుమంతుల వారు భక్తి, బలం, ధైర్య సాహసాలకు ప్రతీక అన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. హనుమ జయంతి సందర్భంగా బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ హనుమాన్ జయంతి శోభాయాత్రలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. బుచ్చి పట్టణంలో హై స్కూల్ నుంచి కోదండ రామాలయం వరకు సాగిన బైక్ ర్యాలీలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బుచ్చి పట్టణంలో జై శ్రీరామ్ నినాదాలు ప్రతిధ్వనిం చాయి. శ్రీ ఆంజనేయ స్వామి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియచేసారు. యువత నిర్వహిస్తున్న ఈ బైక్ ర్యాలి హనుమంతుల వారి పట్ల భక్తికి, ధైర్య సాహసాలకు గుర్తుగా జరుపుకొంటున్న ఓ సంబర యాత్రను తలపిస్తుంది. శ్రీరాముల సేవలో ఆంజనేయ స్వామి చూపిన అంకితభావం, విశ్వాసం నిజమైన భక్తికి కొలమానాలన్నారు. మనం ఏ మార్గంలో నడిచినా, అది ధర్మమార్గం కావాలన్నారు. హనుమంతుల వారి ఆదర్శాలు పాటిస్తూ, దేశం కోసం, సమాజం కోసం సేవ చేయాలని యువతకు హితోపదేశం చేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, బుచ్చి పట్టణ కౌన్సిలర్లతో పాటు బుచ్చి మండల టిడిపి అర్బన్, రూరల్ మండల అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, బెజవాడ జాదీష్, టిడిపి సీనియర్ నాయకులు హరికృష్ణ, ఎంవి శేషయ్య, సూరా శ్రీనివాసులు రెడ్డి హిందూ చైతన్య వేదిక ప్రతినిధులు దర్శి బాలనరసింహా రావు, గంజం పెంచల ప్రసాద్, పెట్లూరి క్రిష్ణయ్య, కుడుముల విజయకృష్ణ, ఆలూరు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీఅభయ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న

నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, ఎస్ పి క్రిష్ణ కాంత్, టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు..

విశాలాంధ్ర -కలువాయి:హనుమాన్ జయంతి సందర్భంగా నెల్లూరు జిల్లా, కలువాయి మండలం, కుల్లూరు గ్రామంలో వెలసియున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి జయంతిని మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం - నళినమ్మ కుటుంబ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్వామి వారికి విశేష పూజా కార్యక్రమాలు, పాలాభిషేకం నిర్వహించారు.. ఈ పూజా కార్యక్రమానికి నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, ఎస్ పి కృష్ణ కాంత్, టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు

నెల్లూరులో అపోలో కాస్మోటిక్ క్లినిక్ ప్రారంభం

సీనియర్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ శ్రీనివాసరావు నేతృత్వంలో ఏర్పాటు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: కేవలం మెట్రో నగరాలకే పరిమితమైన కాస్మోటిక్ సర్జరీ సేవలను నెల్లూరులో అందుబాటులోకి తీసుకొచ్చింది అపోలో స్పెషాలిటీ హాస్పిటల్. అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ లో సీనియర్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ శ్రీనివాస రావు నేతృత్వంలో ప్రత్యేకంగా కాస్మోటిక్ క్లినిక్‌ను ఏర్పాటు చేసింది. ఈ క్లినిక్ ను గురువారం డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, సీనియర్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ శ్రీనివాస రావు, యూనిట్ హెడ్ బాలరాజు ప్రారంభించారు. అనంతరం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అందాన్ని పెంపొందించుకొనేందుకు, వయస్సు పెరుగుదలతో ముఖంపై వచ్చే మార్పులను సరిచేసుకునేందుకు ఒకప్పుడు సెలబ్రిటీస్ మాత్రమే కాస్మోటిక్ సర్జరీలను చేయించుకునే వారని తెలిపారు. కానీ నేడు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ లో డాక్టర్ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో అందరికి అందుబాటు ఫీజులతో ఆ సేవలను ప్రారంభించిందని డాక్టర్ శ్రీరామ్ సతీష్ కొనియాడారు. కాస్మోటిక్ సర్జీల వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని డాక్టర్ శ్రీరామ్ సతీష్, డాక్టర్ శ్రీనివాసరావు తెలియజేశారు.నాన్ సర్జికల్ విధానంలో ముఖ్యంగా బొటాక్స్,ఫిల్లర్స్,ఫ్యాట్ ఇంజక్షన్స్,త్రెడ్ లిఫ్టింగ్,ఎక్సోసోమ్స్, స్కిన్ బూస్టర్స్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. సర్జికల్ విధానంలో ప్రధానంగా ఫోర్ హెడ్ లిఫ్ట్,బ్రో లిఫ్ట్,ఫేస్ లిఫ్ట్, నెక్ లిఫ్ట్,రైనో ప్లాస్టీ,బ్లెఫరో ప్లాస్టీ, డింపుల్ క్రియేషన్ ,లిప్ రిడక్షన్, లిప్ ఆగ్మెంటేషన్, హెయిల్ ట్రాన్స్ ప్రాంటేషన్,ఇయర్ కరక్షన్ ప్రొసీజర్స్, బ్రెస్ట్ ఆగ్మెంటేషన్, బ్రెస్ట్ రిడక్షన్,బ్రెస్ట్ లిఫ్ట్ సర్జరీ, గైనెకోమాస్టియ కరక్షన్ బ్రాకియో ప్లాస్టీ, లైపోసక్షన్ ,బాడీ కాంటూరింగ్, (టమ్మి టక్ సర్జరీ,కాస్మోటిక్ గైనకాలజీ,డబుల్ చిన్ కరెక్షన్,జా లైన్ కరెక్షన్ లాంటి కాస్మోటిక్ సర్జరీ సేవలు అపోలో హాస్పిటల్ లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఒకప్పుడు ప్రమాదాల్లో ముఖంపై ఏర్పడే మార్పులను సరిచేయించుకునేందుకే ఎక్కువ మంది కాస్మోటిక్ సర్జరీలు చేయించుకునేందుకు ముందు కొచ్చేవారని, కానీ నేడు అందాన్ని పెంపొందించుకునేందుకు, ముఖంపై ఉన్న అవయవాల చక్కటి కూర్పు కోసం కాస్మోటిక్ సర్జరీలను చేయించుకునేందుకు ఆసక్తి చూపుతున్నారని, అందుకే నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ ప్రత్యేకంగా కాస్మోటిక్ క్లినిక్ ను ఏర్పాటు చేశామన్నారు. సర్జరీకి అయ్యే ఫీజు కూడా అందరికీ అందుబాటులో ఉంటుందని, ఈ సర్జరీలు 100 శాతం సురక్షితమని డాక్టర్ శ్రీరామ్ సతీష్, డాక్టర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సేవలనప్రజలు సద్వినియోగం చేసుకోవాలనిపిలుపునిచ్చారు.

తెలుగు జాతి ఆత్మగౌరవం టిడిపి : ఎం పి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: తెలుగు జాతి ఆత్మగౌరవం తెలుగుదేశం పార్టీ అని, తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. తెలుగు వారి ఆత్మ గౌరవం నుంచి తెలుగుదేశం పార్టీని స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించారన్నారు. గురువారం ఆత్మకూరు లోని ఏఎంసి లో జరిగిన మినీ మహానాడు కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ తో కలిసి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా తెలుగుదేశంపార్టీజెండాను ఆవిష్కరించారు. అనంతరం వేదికపై నందమూరి తారక రామారావువిగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు లో నిర్వహిస్తున్న మినీ మహానాడులో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.తెలుగు జాతికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత సీఎం చంద్రబాబుకి దక్కుతుందని. తెలుగువారు ఈరోజు ప్రపంచస్థాయిలో రాణించగలుగుతున్నారంటే ఆయన విజన్ వల్లే సాధ్యమైందన్నారు.

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు గారు తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా పార్టీని స్థాపించారన్నారు ఆయన ఆశయాలను నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ ముందుకు తీసుకువెళ్తున్నారని చెప్పారు. పార్టీ కోసం ప్రాణాలు ఇచ్చే కార్యకర్తలు ఉన్న ఏకైక పార్టీ తెలుగుదేశం అని, కార్యకర్తలే ఈ పార్టీకి బలమన్నారు. మంత్రి నారా లోకేశ్ యువనాయకత్వంలో తెలుగుదేశం పార్టీ భవిష్యత్తులో మరింత బలపడుతుందన్నారు.మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అనుభవం ఉన్న నాయకుడని,తన అనుభవంతో ఆత్మకూరు నియోజకవర్గంలో దాదాపు 450 కోట్ల విలువైనపనులు నిర్వహిస్తున్నారన్నారు. సోమశిల ప్రాజెక్టు దగ్గర నుంచి రోడ్లు, కాలువలు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఎంపీగా కేంద్రం నుంచి నిధులు తెచ్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. అభివృద్ధి ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.

రూ.14.50 కోట్లతో రైల్వేస్టేషన్ ఆధునీకరణ

- గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

విశాలాంధ్ర–సూళ్లూరుపేట: అమృత్ భారత్ స్టేషన్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆధునీకరించిన ఆంధ్రప్రదేశ్ లోని సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ ను స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రారంభించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ద్వారా చేతుల మీదుగా వర్చువల్‌గా దేశవ్యాప్తంగా జరుగుతున్న అమృత్ భారత్ స్టేషన్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆధునీకరించిన ఆంధ్రప్రదేశ్ లోని సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ ను స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గురువారం ఉదయం ప్రారంభించారు. కార్యక్రమంలో ముందుగా సూళ్లూరుపేట రైల్వే స్టేషను స్థానిక ఎమ్మెల్యే తో కలిసి పెమ్మసాని పరిశీలించారు. స్టేషన్లో ఆధునీకరించిన సౌకర్యాలపై ప్రజలతో మమేకమవుతూ అభివృద్ధి చేసిన పనులపై అవగాహన కల్పించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి చేసిన రైల్వే స్టేషన్, కేంద్ర ప్రభుత్వ నిధులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి, ప్రధాని నరేంద్ర మోదీ చొరవ గురించి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. అమృత్ భారత్ స్టేషన్ పథకాన్ని ముందుకు తీసుకువచ్చి రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తున్నారన్నారు. అందులో భాగంగా ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా నేడు 103 రైల్వే స్టేషన్లను ఆవిష్కరించడం జరుగుతుంది. ఒక సూళ్లూరుపేటలోనే సుమారు రూ.14.50 కోట్ల వ్యయంతో రైల్వేస్టేషన్ ఆధునీకరించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్, చెన్నై డివిజన్ రైల్వే డి.ఆర్.ఎం. బి.విశ్వనాథ్ ఈర్య, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వాకాటి నారాయణ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు నరసింహా యాదవ్, ఆర్‌డిఓ కిరణ్మయి, రైల్వే అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఆకుతోట రమేష్, ఎజి కిషోర్, బిజెపి పార్టీ నాయకులు బ్రెడ్ నారాయణ రెడ్డి, విద్యార్థులు మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డికి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి సవాల్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఉర్సా కంపెనీకి భూముల కేటాయింపు వ్యవహారంలో ఎంఎల్ఏ పదవులకు రాజీనామా చేద్దామని ఛాలెంజ్ చేసిన సోమిరెడ్డిఎకరా 99 పైసలకు ఇచ్చారని సీఎంగా పనిచేసిన వ్యక్తి వచ్చి అబద్దాలు చెప్పడంపై సోమిరెడ్డి ఆగ్రహంఅధికారంతో పాటు ఆదాయం కోల్పోయాననే ఫ్రస్టేషన్ లో జగన్ రెడ్డి ఉన్నారని ఎద్దేవాలిక్కర్ స్కామ్ లో కూసాలు కదిలిపోతుండటంతో పీక్ లో ఫ్రస్టేషన్.అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ రోజు 2.30 గంటల సేపు మీడియా సమావేశంపెట్టారుఅధికారంపోయింది..ఆదాయం కోల్పోయాననే ఫ్రస్టేషన్‌తో విషం వెళ్లగక్కారురాష్ట్రం ఆదాయంకోల్పోయింది.. ఖజానాకు రావాల్సిన ఆదాయం పక్కదారి పడుతోందని చెప్పుకొచ్చారు మినిస్ట్రీ ఆఫ్ స్టాటిటిక్స్ అండ్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ వారి నివేదిక ప్రకారం ఏపీ 8.21 శాతం వృద్ధి రేటుతో దేశంలోనే రెండో స్థానంలో ఉంది.11 నెలల్లో టీడీపీ కూటమి ప్రభుత్వం సాధించిన విజయమిది..గ్రోత్ రేట్ పడిపోయిందని పచ్చి అబద్దాలు చెప్పడం సరికాదు.ఒక సీఎంగా పనిచేసిన వ్యక్తి ఇంతగా దిగజారాల్సిన అవసరం ఉందామా ప్రభుత్వంపై విషం కక్కేందుకు రెండున్నర గంటల సేపు కేటాయించాడు.

వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వ్యక్తి జగన్ రెడ్డి..ఆయన హయాంలో జరిగిన విధ్వంసాన్ని ప్రజలు నేటికీ మరిచిపోలేకున్నారు చంద్రబాబు నాయుడి అనుభవంతో అన్ని వ్యవస్థలను పునరుద్ధరించి మా ప్రభుత్వం గాడిలో పెడుతోంది.జగన్రెడ్డి తెలియకమాట్లాడుతున్నాడోతెలిసే ఉద్దేశపూర్వకంగా మాట్లాడుతున్నాడో అర్థం కాని పరిస్థితిమద్యపాన నిషేధం చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి నాసిరకమైన మద్యంతో లక్షలాది మంది గొంతుకోసి వారి ప్రాణాలకు ముప్పుతెచ్చాడుమద్యపాన ప్రియులను 10, 15 ఏళ్లకు తాకట్టుపెట్టిన మహానుభావుడు జగన్ రెడ్డి మద్యపాన ప్రియులను తాకట్టు పెట్టి తెచ్చిన అప్పులకు వడ్డీలను ఈ రోజు కూటమి ప్రభుత్వమే చెల్లిస్తోందిరాష్ట్రానికి పరిశ్రమలు రావడం జగన్మోహన్ రెడ్డికి ఇష్టం లేదు.ఎస్.ఐ.బీ.పీ(ఇండస్ట్రియల్ ప్రమోషన్ బోర్డు) సమావేశాలు ఇప్పటికి ఆరు సార్లు జరిగాయి. 4.95 లక్షల కోట్ల పెట్టుబడులు, 4.50 లక్షల మందికి ఉద్యోగాలు ఎస్.ఐ.బీ.పీలో ఆమోదం జరిగిందిమొత్తంగా రాష్ట్రానికి 6 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాబోతున్నాయి. ఒక్క రాయలసీమలోనే రూ.3.19 కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయిఇవన్నీ జగన్మోహన్ రెడ్డికి కనిపించడం లేదా ఒక మంచి కంపెనీ వస్తుందంటే భూములు ఉచితంగా ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి ఉర్సా కంపెనీకి ఎకరా రూపాయి చొప్పున భూములు ఇచ్చారని, ఇడ్లీ, వడ రేటుకు ఎకరా భూమి అని మాట్లాడాడు.వాస్తవంగా ఐటీ పార్కు కోసం 3.5 ఎకరాలను రూ.కోటికి కేటాయించారు. మరో 56 ఎకరాల 36 సెంట్లను ఎకరా రూ.50 లక్షలు చొప్పున ఉర్సాకు ఇచ్చారు జగన్ రెడ్డి ఎమ్మెల్యేనే.నేను ఎమ్మెల్యేనే యల్లహంకలో విశ్రాంతి తీసుకుంటూ అప్పుడప్పుడు వచ్చి సొల్లు కబుర్లు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు ఉర్సా కంపెనీకి ఇడ్లీ, వడ రేటుకు భూములు అప్పగించివుంటే నేను సర్వేపల్లి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తాయల్లహంక ప్యాలెస్ నుంచి బయటకు వచ్చి పులివెందుల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారాఇద్దరం ప్రజలతీర్పునకు సిద్ధపడదాంవ్యవస్థలను నాశనం చేయడంతో పాటు 14వ ఆర్థిక సంఘం నిధులను పక్కదారిపట్టించి పంచాయతీలను కూడా ముంచేసి ఇప్పుడు ఇన్ని పచ్చి అబద్ధాలు చెబుతారా ఆర్థిక వనరులు, ఆర్థిక వ్యవస్థ గురించి జగన్మోహన్ రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉంది నిధులను దారిమళ్లించి వ్యవసాయ, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖలను సర్వనాశనం చేశాడు.మద్యం కుంభకోణం కేసులో జరుగుతున్న పరిణామాలను కూడా జగన్మోహన్ రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారు హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు

చుట్టూఆకేసు తిరుగుతోందిఎవరు తప్పు చేశారు..ఎవరు దోపిడీకి పాల్పడ్డారో న్యాయ వ్యవస్థ చూసుకుంటుంది .వైసీపీ పాలనలో మద్యం అలవాటు ఉన్నవారు ఏ బ్రాండ్ మద్యం తాగాలో కూడా లోటస్ పాండ్ డిక్లేర్ చేసిన పరిస్థితిఇప్పుడు అంతా ఓపెన్..దేశంలో ఉన్న అన్ని కంపెనీలు స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే పరిస్థితి తెచ్చాం.జగన్ రెడ్డి పాలనలో మాదిరిగా వారు నిర్ణయించిన బ్రాండే తాగి మందు బాబులు రోగాల బారిన పడే పరిస్థితి లేదు.లిక్కర్ కేసులో డొంక కదులుతుండటంతో ఉడికిపోయి నోటికొచ్చిన అబద్ధాలు చెబుతున్నాడు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు మద్యం అలవాటు ఉన్న వారిని కూడా తాకట్టు పెట్టిన వ్యక్తి ఈ రోజు నీతిసూత్రాలు చెప్పడం హాస్యాస్పదంఅని సోమిరెడ్డి అన్నారు.

వీరాంజనేయ స్వామిని దర్శించుకున్న కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి : హనుమాన్ జయంతి సందర్భంగా కావలి మద్దూరుపాడులో శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో స్వామి వారిని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి గురువారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. కావలి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే కోరుకున్నారు..

ఎండియూ వెహికల్స్ విధానాన్ని రద్దు పై హర్షం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:కూటమి ప్రభుత్వం ఎండియూ వెహికల్స్ విధానాన్ని రద్దు చేసి,పాత విధానంరేషన్ డీలర్లు ద్వారా పంపిణీ చేయాలని నిర్ణయాన్ని ప్రకటించింది. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడుకు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర చౌక ధరల దుకాణదారుల సంఘాల సంక్షేమ సమాఖ్య రాష్ట్ర,జిల్లా ప్రతినిధులు రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

రేషన్ సరుకులను ఇంటి వద్దనే ఇవ్వడాన్ని ఆపవద్దు

విశాలాంధ్ర-కావలి :ఏ ప్రభుత్వం ప్రవేశపెడితే ఏమి, పేదలకు రేషన్ సరకులను లబ్ధిదారుల ఇళ్లవద్దకే పంపిణీ చేసే పద్ధతిని కొనసాగించడం ప్రభుత్వానికి ప్రజాభిమానం పొందడానికి గొప్ప అవకాశం కొత్తగా ఏ మార్పులు చేసినా, అవి ప్రజల ప్రయోజనాలకు ముప్పు కల్గించరాదు. గతంలో సామాజిక పెన్షన్లు, ప్రభుత్వ పథకాలను ప్రజలవద్దకే చేర్చే వాలంటీర్ వ్యవస్థ ఉండేది. ప్రభుత్వం ప్రజలకు దగ్గరగా ఉండేది కొత్త ప్రభుత్వం చేసే ఏ మార్పు అయినా, ప్రజల ప్రయోజనాలకు ఆటంకం కల్గించరాదు. రాష్ట్రప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థను రద్దుచేసి ప్రజాప్రయోజనాలకు భంగం కలిగించిందని ప్రజలు ఆక్రోశిస్తుంటే మరో అడుగేసి, ఇంటింటికి రేషన్ అందజేసే ఎండియు వాహనాలను తొలగిస్తున్నదనే వార్త పేద బడుగు బలహీన వర్గాలు, వృద్ధులు, దివ్యాంగ వర్గాల్లో ఆందోళన కల్గిస్తున్నది. రేషన్ షాపుల వద్ద గంటల తరబడి క్యూలల్లో ఎండల్లో వానల్లో చలిలో నిలబడాలనే భయాన్ని కలిగిస్తున్నది. ముఖ్యమంత్రిగారూ ఈ నిర్ణయాన్ని పునః పరిశీలించి, వినియోగదారులకు కల్గిన ఆందోళనను తొలగించి ఇళ్ల వద్దకే రేషన్ పంపిస్తామని హామీ ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

అంధుడు రెండో కంటికి కూడా ఆపరేషన్

విశాలాంధ్ర-కావలి : నెల్లూరు జిల్లా, విడవలూరు మండలం, వరిణి గ్రామానికి చెందిన అంధుడు పాటూరు ధనుంజయ్య కి సంయుక్త సేవా సంస్థ ద్వారా రెండో కంటికి కూడా ఆపరేషన్ చేయించి సాధారణం చూపును ప్రసాదించడం జరిగింది. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ అంధుడు ధనుంజయ్యకు రెండు కళ్ళు కనిపించకపోవడంతో నెల క్రితం ఒక కంటికి ఆపరేషన్ చేయించామని ఇప్పుడు మరో కంటికి కూడా ఆపరేషన్ చేయించి సాధారణం చూపును ప్రసాదించడం జరిగిందని తెలిపారు. ధనుంజయ్య గురించి తెలియజేసిన వెంటనే స్పందించి సహాయం అందజేసిన దాతలు మార్టూరు పరమేశ్వరి, గంధం.ప్రసన్నాంజనేయులు,డాక్టర్ డి.కిశోర్, అంజాద్ ఆలీ,ఎంవిఎన్ ప్రసాద రావు,ఒట్టూరు శ్రీనివాసులు,నల్లపరెడ్డి సాయి సౌమ్య రెడ్డి,వేమూరు సురేష్ బాబు,లంకపల్లి శ్రీనివాసరావుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.అంధుడు ధనుంజయ్య మాట్లాడుతూ తన రెండు కళ్ళకు ఆపరేషన్ చేయించి సాధారణం చూపును ప్రసాదించిన సంయుక్త సేవా సంస్థకు, సహాయం అందజేసిన సంస్థ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉన్నామని తెలియజేశారు.

హనుమాన్ జయంతి సందర్బంగా భారీ అన్నదానం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : హనుమాన్ జయంతి సందర్భంగా వలేటివారిపాలెం మండలంలోని వలేటివారిపాలెం చుండి మధ్యలో ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం దగ్గర వలేటివారిపాలెం మండలం చుండి గ్రామానికి చెందిన తాటిబోయిన హనుమంతురావు,అంజిబాబు చిరంజీవి బ్రదర్స్ ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం భారీ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ అన్నదానం కార్యక్రమంలో మండలంలోని ప్రజలు ఆంజనేయస్వామి భక్తులు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు.

ఏం.డీ.యు వాహనాలు రద్దు చేయడం తగదు

పేదలకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేయాలి

బుర్రా మధుసూదన్ యాదవ్ డిమాండ్

విశాలాంధ్ర-కందుకూరు:పేదల సంక్షేమాన్ని అడ్డుకోవడంలో భాగంగానే ఎం.డీ.యు వాహనాలు రద్దు చేయడం జరిగినదని మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ బుర్రా. మధుసూదన్ యాదవ్ అన్నారు. మాట్లాడుతూ పేద ప్రజలకు ఇంటి వద్దనే రేషన్ అందించాలని మంచి సంకల్పంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన ఎం.డీ.యు వ్యవస్థను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని అన్నారు. పేదలకు వైఎస్ జగన్ చేసిన ప్రతి మంచిని తుడిచివేయాలనే లక్ష్యంతోనే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది తప్ప ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ఏమాత్రం ప్రయత్నం చేయటం లేదని తీవ్రంగా విమర్శించారు. ఎం.డీ.యు వ్యవస్థ ద్వారా వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి దొరికింది. కూటమి కుట్రపూరితంగా తమ ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తుందని ఎం.డీ.యు ఆపరేటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి అందరికీ తెలుసు అని అన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో 10000 కుటుంబాలు రోడ్డున పడతాయి. పేదలకు ఇంటి వద్దనే నిత్యవసర సరుకులను అందించే చౌక దుకాణాలు మాదిరిగా ఉన్న ఎం.డీ.యు వ్యవస్థను రద్దు చేయడం ద్వారా చంద్రబాబు నాయుడు పేద ప్రజల ముందరి అన్నం గిన్నెను లాగేసుకున్నట్లు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన రేషన్ పంపిణీ వాహనాలను నిలిపివేయాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం అత్యంత దారుణమైనది. పేద ప్రజలు పనులు మానుకొని రేషన్ దుకాణాలకు వెళ్లి రేషన్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి దాపురిస్తుందని అన్నారు. కుటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాలంటీర్లను తొలగించి లక్షలాదిమంది కుటుంబాలను కూడా వీధిన పడేసింది, విరే కాదు ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ఉన్న సహాయకులను కూడా తొలగించి వారి జీవనాధారం లేకుండా చేసింది. అంతేకాదు సచివాలయం వ్యవస్థను నిర్వీర్యం చేసేలా అందులో ఉన్న ఉద్యోగులను కూడా రేషనలైజేషన్ పేరుతో కుదించింది. మేం అధికారంలోకి రాగానే లక్షల ఉద్యోగాలంటూ ఓట్లు దండుకుని తీరా ఇప్పుడు ఉన్న ఉద్యోగులు పొట్ట కొట్టడం అత్యంత దారుణం. మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి చేసిన ప్రతి మంచి ప్రజలకు నిత్యం ఎక్కడ గుర్తు ఉంటుందోనని చంద్రబాబు నాయుడి కూటమి ప్రభుత్వం దుర్మార్గంగా ప్రవర్తిస్తుంది అని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎం.డీ.యు వాహనాలను నిలిపివేయటాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని దుర్గం పల్లి లో వెలసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ పురాతన అభయాంజనేయ ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు భక్తులకు అన్నదానం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతన బోయిన బయన్న నల్లి పోగు నరసింహులు ఏడుకొండలు పాల్గొన్నారు.

ఘనంగా హనుమజయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-మనుబోలు: హనుమాన్ జయంతి సందర్భంగా స్థానిక ఆంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి పర్వదినం పురస్కరించుకొని గురువారం వేడుకలు అంగరంగ వైభవంగా ఆలయ అర్చకులు హనుమాచార్యులు వేకోజోమన స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించినారు. అనంతరం పంచామృత అభిషేకాలు సాంప్రదాయ పద్ధంగా వేదమంత్రాలతో నిర్వహించి స్వామివారిని సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా వాడ వాడల హనుమాన్ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకొని ప్రసాదాలను స్వీకరించారు. హనుమాన్ దేవాలయాలు విగ్రహాలు, విద్యుత్ పాలతో అలంకరించి సోమయమానంగా తీర్చిదిద్దారు.

మల్లికార్జున యాదవ్‌కు సన్మానం

విశాలాంధ్ర - ముత్తుకూరు : జాతీయ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది గురువారం నూతనంగా టిడిపి మండల అధ్యక్ష పదవి చేపట్టిన నీలం మల్లికార్జున యాదవును ముత్తుకూరు పార్టీ కార్యాలయంలో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ప్రతి పేదవాడికి పని కల్పించే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లు చేయాలని ఆయన వారిని కోరారు. అలాగే ఒక్క పేదవాడు కూడా తనకు పని కల్పించలేదని తన దృష్టికి తీసుకుని రాకూడదని పార్టీలకు అతీతంగా కూలీలతో పని కల్పించి వారి జీవనోపాధికి ఉపయోగపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యపై తక్షణమే స్పందించిన కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి : సెల్యూట్ ఎంఎల్ఏ సార్..అంటున్న కచ్చిరి మిట్టలోని 20వ వార్డు ప్రజలు...సచివాలయం రోడ్డున పందుల సమస్య మీద శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి దృష్టికి తీసుకుని పోగా ఆయన వెంటనే మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ కి చెప్పిన వెంటనే గురువారం ఉదయం వాటిని పట్టించి సమస్య పరిష్కారం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తు న్నామన్నారు. రాజు బాగుంటే రాజ్యం బాగా ఉంటుంది.. ఇటు వంటి సేవకుడి లాంటి నాయకుడు కదా ప్రజలు కోరింది.తక్షణమే స్పందించిన మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్‌కి ధన్య వాదాలు.సమస్య చెప్పిన వెంటనే పరిష్కార మార్గాన్ని చేసిన ఎం ఏల్ ఏ కి చేతులు జోడించి నమస్కరిస్తున్నామని తిరువీధి ప్రసాద్ తెలిపారు.